# 2

# తండ్రితో సహవాసం

1 యోహాను పత్రికలోని 5 అధ్యాయాల్లో క్రైస్తవ విశ్వాసము యొక్క ముఖ్య సిద్ధాంతాలు వివరించబడింది. సంగీత స్వరసమ్మేళనంలో పల్లవిని మరలా మరలా పాడినట్లుగా యోహాను ఈ సిద్ధాంతాలను మరలా మరలా ప్రస్తావించాడు.

ఈ స్వర సమ్మేళనమును ఏ క్రైస్తవులకైతే యోహాను వ్రాస్తున్నాడో ఆ క్రైస్తవుడు అభివృద్ధి చెందాలనే ఉద్దేశముతో ఆయన వ్రాస్తున్నాడు. వారు అంగీకరించిన సిద్ధాంతాల నిజత్వాన్ని నొక్కి చెప్పుతూ అబద్ధ బోధకుల గురించి జాగ్రతగా ఉండవలెనని వారిని హెచ్చరించారు. యోహాను వారి రక్షణను గూర్చి హామీ యిస్తు నీతియుక్తముగా జీవించాలని కోరాడు. వీట న్నిటిని చేయునప్పుడు క్రైస్తవ మతంలోని కొన్ని గొప్ప సత్యాలను నొక్కి చెప్పాడు.

ఈ పత్రికను మనం ఎంతో సూక్ష్మంగా పరిశీలించినట్టయితే ప్రతి అధ్యాయములో ఈ గొప్ప సత్యాలను మనం కనుగొనగలం. ప్రతి అధ్యాయంలో ఒక అంశాన్ని కూడ మనం కనుకోగలం. ఆ అధ్యాయాల్లో యోహాను చెప్పుతున్న విషయాలను పరిక్షించడమే కాక - ముున్ముందుకు ఆ గ్రంథమంతటిల్లో కూడ ఆ సత్యాలను గ్రహించగలం.

మొదటి అధ్యాయంలో "క్రైస్తవ సహవాసం[1] ... తండ్రితో ఎలా ఉంటుందో" మనం చదువగలం. యోహాను ఇలా వ్రాస్తున్నాడు,

> మాతోకూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచిన దానిని వినినదానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసు క్రీస్తుతో కూడను ఉన్నది (3 వచనం).

మనము ఈ సమయములో (1) ఈ సహవాసం యొక్క ఆవశ్యకత, (2) ఈ సహవాసాన్ని మనం పొందటానికి కొనసాగించటానికి కావలసినవి, (3) దేవునితో సహవాసం చేయుటలో గల గొప్ప బహుమానాల గురించి చదవాలి.

## దేవునితో సహవాసం చేయుటలో గల ఆవశ్యకత

"తండ్రితో సహవాసం చేయుటను మనం ఎందుకు కోరుకోవాలి?" అనే ప్రశ్న వేసుకోవడం ద్వారా వివరణాత్మకంగా నేర్చుకుందాం! దీనంతటికి జవాబు మనం ఎవరినైతే ఆరాధిస్తున్నామో ఆ దేవుని లక్షణాల రహస్యం దాంట్లో ఇమిడి ఉన్నది.

### ఇతర దైవాలతో మానవుల యొక్క సంబంధం

అనేక సమాజాల్లో ఉన్న ప్రజలు ప్రతి నిత్యం ఏదోవక రకమైన దేవుళ్లను దేవతలను ఆరాధిస్తున్నారు. ఇలా ఆరాధించటంలో ఆ దేవుళ్లకు, దేవతలకు వీరికి మధ్యగల సంబంధం వారు ఎలా ఆ దేవుళ్ళను, దేవతలను అర్థం చేసుకున్నారో దానిపై ఆధారపడివుంది.

*ప్రకృతి దేవుళ్ళు.* ప్రకృతిలోని కొన్ని శక్తులను వారు ఈ దేవుళ్ళకు నామకరణం చేస్తారు, పోల్చి చెప్తారు. ఈ దేవుళ్ళు. సూర్యుడు, వర్షం, నదులు లాంటివి అయివున్నవి. ఈ దేవుళ్ళకు

వారు అనేక బలి అర్పణలను చేస్తు వారినుండి ఆశీర్వాదాలను పొందాలని ఎంతో తహ తహలాడుతున్నారు.

*దైవశక్తులు.* భూమి మీద వున్న వస్తువుల్లో ఈ శక్తులు జీవిస్తుంటాయని ప్రజల అభిప్రాయం. ప్రతిచెట్టు, ప్రతిగుట్ట, ఈ ఆత్మలు కల్గివుంది, వాటిని మనిషి ఏమి అగౌరవపరచకూడదని భావించబడింది. ఈ ఆత్మలు దయ, కనికరము కంటే ద్వేషపూరిత భావంగా ఉన్నాయి కాబట్టి వాటిని నమ్ముతున్న ప్రజలు ఎప్పుడు వాటిని శాంతింపచేయాలని కోరబడుతున్నారు.

*గ్రీకు మరియు రోమనుల దేవుళ్ళు.* పురాతనపు గ్రీకులు ఒక విధమైన నమ్మకాలలో జీవించేవారు అదేమనగా, దేవతలు ఆకాశంనుండి తొంగిచూచి భూమి మీద ఉన్న ప్రజల వ్యవహారాల్లో జోక్యం చేసుకొనేవారు అని, ఆ దేవుళ్ళు అనేక సార్లు క్రూరంగాను కొన్నిసార్లు సహాయకరంగాను మరియు కొన్ని సార్లు మానవులకు హానికరంగాను ఉంటున్నారని గ్రహించబడింది. అందువలన మానవులు వారి యొక్క అభిమానాలు పొందాలని లేదా వాటి ఉగ్రతను మళ్లించాలని వాటితో లావాదేవులుచేసి పొందాలని తమ్మును తాము మోసపర్చుకుంటారు.

*హిందు మతం.* హిందువులు కోట్లాది దేవతలను, దేవుళ్ళను నమ్ముతారు చివరకు ఏదో ఒకదాంట్లోనే నమ్మిక కల్గివున్నట్లు భావించుకుంటారు. ఈ హిందువుల యొక్క ఉద్దేశం ఏమిటంటే ఆ దేవుడు వచ్చి వారిలో నివసించి తనను పూర్తిగా నడిపించాలని కోరుతూ వారి యొక్క వ్యక్తిత్వాన్ని బలి చేసుకుంటారు.

**మన ప్రభువైన దేవునితో మన స్నేహ సంబంధం:**
**ఆయన సహవాసాన్ని కోరుకోవడం**

మన **ప్రభువగు** దేవుడు, బైబిల్లోన్ని దేవుడు ఆయనేమై ఉన్నాడో అనే దానిమీద ఆదారపడి మన సంబంధం వుంటుంది. ఆయన సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞాని. సర్వంతార్యామి, అతి పరిశుద్దుడు, నీతి న్యాయముగల దేవుడు. ఆయన ప్రేమ, కృప, కనికరము, వ్యక్తిత్వంగల దేవుడు. ప్రజలు ఎపుడైతే దేవుని యొక్క స్వభావాన్ని గురించి తెలుసుకున్నారో అప్పటినుండి ఆ దేవునికి శాంతి కల్గించాలని లేదా ఆయన తన కోపాన్ని చల్లార్చుకొవాలని లేదా ఆయన కోపాన్ని మన మీద రాకుండ చేసుకోవాలని ప్రయత్నించకూడదు. దీనికి సరైన జవాబు ఏమనగా, దేవునితో భేర సారాలు చేస్తూ జీవితంలో ఆయనతో సన్నిహితులుగా మనం కావాలని ఆయన కోరికైవున్నది.

విగ్రహారాధికులైయున్న ఏథేన్సు వారికి పౌలు వివరిస్తూ, దేవుడనే వాడు సర్వసృష్టిని చేశాడని సర్వమానవులను భూమిమీద ఉంచాడని. ఎందుకనగా, “మరియు యావద్భూమి మీద కాపురముండుటకు ఆయన యొకనినుండి ప్రతి జాతిమనుష్యులను సృష్టించి, వారు ఒక వేళ దేవునిని తడువులాడి కనుగొందురేమో యని, తన్ను వెదకునిమిత్తము నిర్ణయకాలమును వారి నివాసస్థలము యొక్క పొలిమేరలను ఏర్పరచెను. ఆయన మనలో ఎవనికిని దూరముగా ఉండువాడు కాదు. మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము” (అపొస్తలుల కార్యములు 17:26-28ఎ). ప్రభువైన దేవుని కనుగొన్నవారు ఆయన కోసం నిరీక్షిస్తారు.

ప్రభువైన దేవుని తెలుసుకోవడంలో మనకెంతో అయన పట్ల తృష్ణ కల్గివుండాల్సింది

మరియు ఆయనతో కూడ జీవించటానికి మనము ఆయన సన్నిదిలో వుండటానికి ఆసక్తి కావలసివున్నది. ఇలాంటి ఆసక్తిని కీర్తనకారుడు వ్యక్తం చేస్తూ ఇలా అంటున్నాడు,

> దుప్పి నీటివాగులకొరకు ఆశపడునట్లు దేవా, నీకొరకు నా ప్రాణము ఆశపడుచున్నది. నా ప్రాణము దేవునికొరకు తృష్ణగొనుచున్నది జీవముగల దేవుని కొరకు తృష్ణగొనుచున్నది (కీర్తనలు 42:1, 2ఎ).

కొన్ని మనం పాడే సంగీతాల్లో, ఈ విషయములను గూర్చి దేవునితో సన్నిహితంగా వుండాలని మనం పాడుతుంటాము,

> దేవా నీతో సన్నిహితంగా జీవించుతాను!
> నా దేవా ప్రభువా నీ చెంతను సదా వసింపను నాకిష్టము;
> ఏవైన శ్రమలు తటస్తమైనను నీ చెంతనుందును నా ప్రభువా![2]

**ఒక ఉదాహరణ: దేవుని పట్ల మన ఆసక్తి మరియు మన అవసరత**

దేవునిపట్ల మన ఆసక్తి ఎంతో అభిలాషనీయమైనది – మరియు ఆయన సహాయాన్ని కోరుకోవడం అనేది ఎలాంటిదో ఒక ఉదాహరణ ద్వార గ్రహించగలం – ఉదాహరణ గా నీవు ఒక గ్రామంలో రోగి అయిన అనాది శిశువుగా ఉన్నావని ఉహించుకో, నిన్ను పట్టించుకొనేవారు ఎవరు లేరని భావించుకో; అందరు వదలి వేసిన ఎంగిలి గిన్నెల్లో ఏరుకొని తింటున్నావనుకో, ఎక్కడ స్థలంవుంటే అక్కడ నిద్రిస్తున్నావని ఉహించుకో. నీవు ఒక వెలి వేయబడ్డ వ్యక్తివి, అందరిచే తృణీకరింపబడినవాడివి.

ఒక గిరిజనుల అధికారి ప్రజలందరిలో ఒక గొప్ప వ్యక్తి అని భావించుము – ఆయన ఎంతో దృడకాయుడు, ఆయన ఎంతో అందమైనవాడు, గొప్ప ధనికుడు, ఎంతో జ్ఞానము వివేకంగలవాడు మరియు చాల మంచివాడు అని ఊహించుకో. ఇవన్ని నీకు తెలిసివుండి కూడ; దానివలన ఏమి ప్రయోజనం లేదు. ఎందుచేతనంటే, నీవు దేనికి కొరకానివాడవి. అటువంటి గొప్ప వ్యక్తి దగ్గరికి వెళ్ళటానికి నీవు పాత్రుడవు కావు.

ఉన్నటుండి ఒక రోజు, ఆ గొప్ప వ్యక్తి ఆ గ్రామం గుండా వెళ్తున్నాడు. ఆయన నిన్ను గమనించి తన వద్దకు రమ్మని నిన్ను పిలిచాడు. నీవు ఎంతో వణకుచు, భయపడుతూ ఆయన దగ్గరకు సమీపించావు, నీ పరిస్థితి ఏంటి అని ఆయన నిన్ను ప్రశ్నించాడు. ఇంతలో అక్కడ దగ్గరవున్న వారు నీవు ఒక అనాథవని, రోగివని దేనికి పనికిరానివాడవని కేవలం మరణ పాత్రుడవని ఆయనకు చెప్పినారు. అయినప్పటికి ఆయన నిన్ను ఎత్తుకొని, కౌగిలించుకొని తనతో తన ఇంటికి తీసుకొన్ని వెళ్ళినాడు, నీవు రోగం నుంచి బయటపడటానికి నీకు పరిచర్య చేశాడు, నిన్ను తన బిడ్డగా దత్తత తీసుకున్నాడు, తనకున్న ఆస్తి పాస్తి అంతటిలో నీకు భాగాన్ని ఇచ్చి ఉన్నాడు. అలాంటప్పుడు నీవు ఎలా భావిస్తావు? నీవు ఏమీలేనివాడవైయుండి, సమస్తమును కల్గిన మరియు సమస్తమైయున్న వానితో నీవు కలుసుకొనినయెడల ఎలాగుండును – ఆయనచే ప్రేమించబడ్డావు, ఆయనతో కౌగిలించబడ్డావు, ఎంతో సన్నిహితుడవైన్నావు, ఆయన నిన్ను బాగుచేసి నీ గురించి శ్రద్ధ తీసుకున్నాడు కదా? నీవు గనుక ఆ అనాథ శిశువు అయినట్టేతే నీవు ఆయనతో ఏకమయి పోవటానికి ఇష్టపడవా?

చెప్పబడిన ఈ కథ మన పరిస్థితికి సరిగ్గా సరిపోతుంది, మనమంతా ఆ అనాథ శిశువులుగానే ఉన్నాము – ఎలాంటి నిరీక్షణ లేకుండ పాప భారంతో నిండి పోయాము.

మరణము వరకు పాపమనే రోగానికి గురైయున్నాము. మన గురించి శ్రద్ధ వహించినవారు ఎవరు లేరు. మనలో ఏ మంచి కూడ లేదు. ఏదిఏమైనప్పటికి దేవుని కౌగిల్లోకి, ఆయన ఆధరణలోనికి వెళ్ళి పోవు అవకాశం మనకు కల్గింది. ఆయన కుటుంబంలో ఒక సభ్యునిగాను ప్రేమించబడుతూ, ఆయన ఆశీర్వాదాల్లో పాలుపంపులు కలిగి జీవించే గొప్ప భాగ్యాన్ని పొంది ఉన్నాము. సర్వము ఆయనదే గదా? ప్రాముఖ్యంగా మనలను ఎరిగినవానికి మనం సన్నిహితులైనాము. ఆయన మనలను నిత్యము ప్రేమిస్తున్నాడు. మనలో ఉండడానికి ఆయన సిద్ధపడివున్నాడు నిత్యం మనతో శ్రద్ధ కల్గివుండడానికి ఇష్టపడివున్నాడు కదా? అలాంటప్పుడు మనం ప్రపంచంలో ఉన్నదానికంటే కూడా ఈ దేవునితో సన్నిహితంగా ఉండటానికి ఇష్టపడమా? ఈ తండ్రితో సహవాసం కల్గివుండటానికి ఉన్న అవకాశాన్ని ఎవరైన తృణీకరిస్తారా? మన దేవుడు గొప్పవాడు మరియు ప్రేమామయుడు ఆయన నుండి మనం వెనుదీయలేము, ముఖం చాటు చేసుకోలేము; ఆయనను మనం వెతుక్కుంటు ఆయనతో నిరంతరం ఉండటానికి కోరుకుంటాము కదా!

## 1 యోహానులో తండ్రితో సహవాసం

మనం ఎవరిని వెతికి మరియు వారితో వ్యక్తిగత బాంధవ్యాలను కల్గివుండాలనుకుంటామో వారితో అలా ఉండుట సాధ్యము. అందుకు అది సాధ్యము అని యోహాను ఖచ్చితంగా చెప్పుతున్నాడు. ఆయన ఇదే మాటలతో, "... తండ్రితో సహవాసం" అని తన పత్రికను ప్రారంభిస్తున్నాడు (1:3). అంతే కాక, ఈ పత్రిక అంతటిలో నొక్కి పలుకుతున్నాడు. మనం దేవునితో అనేక రీతులుగా సన్నిహితముగా ఉండగలమని అంటున్నాడు.

కొన్ని సార్లు తండ్రితో సహవాసం ఆయనను *తెలుసుకొనుట* అనే దానితో వివరించబడింది. ఉదాహరణకు, యోహాను ఇలా వ్రాస్తున్నాడు, "మరియు మనమాయన ఆజ్ఞలను గైకొనినయెడల, దీనివలననే ఆయనను ఎరిగియున్నామని తెలిసికొందుము" (1 యోహాను 2:3; 4, 5 వచనాలు చూడు).[3] కొన్నిసార్లు "దేవునిలో ఉండుట" అని కూడ వివరించబడింది (1 యోహాను 2:5; 5:20) లేదా "ఆయన*వారై ఉండుట"* అని కూడా అనవచ్చు (1 యోహాను 4:4). కొన్ని సార్లు క్రైస్తవులు *"దేవునినుండి"* ఉనికి కల్గివున్నారని వివరించబడింది (1 యోహాను 4:6), మరియు *"దేవుని" ద్వారా* (1 యోహాను 5:19), మరియు *"దేవునినుండి జన్మించుట"* అని వివరించబడింది (1 యోహాను 4:7; 1 యోహాను 5:1, 4, 18). మనము *"దేవుని పిల్లలమని"* పిలువబడుచున్నాము (1 యోహాను 3:1, 2, 10). యోహాను ఇంకా యిలా అన్నాడు "ఏలయనగా ఆయన ఎట్టివాడై యున్నాడో మనము కూడ ఈ లోకములో అట్టివారమై యున్నాము" (1 యోహాను 4:17బి).

ఏదెలావున్నా "దేవునితో" గల సంబంధాన్ని తెలియజేయటానికి ఈ వివరణవాడబడింది. "నాయందు" నిలిచియుండుట అనే "పదం" దాన్ని స్పష్టం చేస్తుంది. ఈ ప్రతిక అంతటిలో తండ్రితో మన సహవాసాన్ని గురించి యోహాను ఎంతో వివరణాత్మకంగా వ్రాసి ఆయనయందు మనమును, మనయందును ఆయన నిలిచివున్నాడని చెప్పబడింది. ఉదాహరణకు మనం ఇలా చదువుతాము,

> అయితే మీరు మొదటనుండి దేనిని వింటిరో అది మీలో నిలువనియ్యుడి; మీరు మొదటనుండి వినినది మీలో నిలిచిన యెడల, మీరు కూడ కుమారునియందును తండ్రి

యందును నిలుతురు (1 యోహాను 2:24).[4]

ఈ పేజీలన్నిటిలోను మనకు గ్రహించబడింది ఏమనగా మనం తండ్రితో సహవాసం కల్గివుండటం – సాధ్యమని – ఆయనతో మనం నిలిచివుండుట – మనం ఆయనలోవుండుట ఎంతైన సాధ్యమని మన జీవితాలలో అనేక విషయాల్లో మనకు ఎలాంటి నిశ్చయత లేదు కాని ఈ విషయంలోనైతే మనకు మంచి నిశ్చయత కలదు, మనం తండ్రితో సహవాసం కల్గివుండడం కదా!

ఈ సత్యాన్ని మనము ఎంతో స్పష్టంగా విపులీకరించగలం. మనం దేవుని గురించి ఎలా ఆలోచిస్తున్నాము? దేవుడు రాజైయున్నాడు, ఆయనకు విధేయత చూపాలి కాని దేవునితో మన సహవాసం అనే దాంట్లో ఇంకా అనేకం ఇమిడివున్నాయి. మనం దేవునితో ఆర్థికపరమైన ఒప్పందాలతో ఉన్నామని మనం ఆలోచించవచ్చు. మన సంభాషణ ఆయనతో సంబంధం వున్నది, ఆయన మనకు – రక్షణ, నిత్యజీవాన్ని – ప్రసాదించాడు. దానికి ప్రతిగా ఇవ్వగల్గింది ఏమంటే ఆయనయందు విధేయత కల్గివుండటమే. ఆయనకు చేయవలసిన ఘనతను ఆయనకు ఆపాధించడమే, అంతేకాదు దేవునితో మనకు ఉన్న సంబంధం గురించి చెప్పాలంటే ఇంకా ఎంతో ఇమిడివుంది. మనము దేవునితో సహవాసాన్ని కల్గివుండడం, ఆయనతో సహవాస సంబంధం కల్గివుండడం, వ్యక్తి గత సంబంధం కల్గివుండడం, ఎంతో సన్నిహిత బాంధవ్యం కల్గివుండడం, ఆయనలో సహచరులుగా వుండటం, ఏంతో మేలుకరమైన స్నేహితులుగా వుండటం, తండ్రితో నా దేవునితో సంబంధ బాంధవ్యమును కల్గివుండటం, మనం ప్రారంభించేంతవరకు అది సంతృప్తికరంగా ఉండనే ఉండదు.

## సహవాస మార్గాలు

తండ్రితో సంబంధం కల్గివుండటం ఎలా పొందగలము? దాన్ని ఎలా కొనసాగించగలం?

### సహవాసం కల్గివుండుట

తండ్రితో ప్రారంభంలో మనం సహవాసానికి ఎలా రాగలం? 1వ అధ్యాయములో కొన్ని వచనాల్లో దీనికి జవాబు కనుకోగలం:[5]

> జీవవాక్యమునుగూర్చినది, ఆదినుండి ఏది యుండెనో, మేమేది వింటిమో, కన్నులారా ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకి చూచెనో, అది మీకు తెలియజేయుచున్నాము. ఆ జీవము ప్రత్యక్షమాయెను; తండ్రియొద్ద ఉండి మాకు ప్రత్యక్షమైన ఆ నిత్యజీవమును మేము చూచి, ఆ జీవమునుగూర్చి సాక్షమిచ్చుచు, దానిని మీకు తెలియపరచుచున్నాము. మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచినదానిని వినినదానిని మీకును తెలియజేయుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను ఉన్నది. మన సంతోషము పరిపూర్ణమవుటకై మేమీ సంగతులను వ్రాయుచున్నాము (1 యోహాను 1:1–4).

ఇక్కడ “ఏమిటి” అనే మాట (1 వచనం) అనువాదం గ్రీకు పదం *ho* నుండి జరిగింది. ఇది అసంయుక్త సర్వనామము యోహాను ప్రారంభంలోనే “మేము ఏదైతే విన్నామో, చూశామో, కనుగొన్నామో, తాకిచూచామో,” అంటూ ప్రారంభించాడు. ఇక్కడ అతడు యేసును గురించే

మాట్లాడెనని నమ్ముట తార్కికంగా సరిగా ఉంటుంది. ఇటువంటి సర్వనామం ఆయన ఎందుకు వాడాడు? దానికి బదులుగా అతను యేసును ఉదహరిస్తూ పురుషార్ధక సర్వనామం వాడలేదు ఎందుకు? కొందరు వ్యాఖ్యాన కర్తలు యేసు యొక్క *సందేశం* గురించే ఇక్కడ చెప్పబడింది గాని ఇక్కడ *వ్యక్తిని* గురించి మాట్లాడబడలేదని అని అంటారు.[6] మరికొందరు వ్యాఖ్యాన కర్తలు యేసును గురించి యోహాను ఒక *వ్యక్తిగా* మాత్రమే గాక ఆయనను "వాక్యముగా"[7] కూడ ప్రస్తావించాడు అని అంటారు. ఏది ఎలా వున్న "అసలైన పాఠకులు యేసు క్రీస్తు దేవుని కుమారుడని గ్రహించడంలో ఎలాంటి సమస్య ఎదుర్కోకూడదని" అతని అభిప్రాయం (3 వచనం).[8]

1:1–4లో ఈ పత్రిక యొక్క చర్చనీయాంశమును సూచించాడు – అదేమనగా, యేసు క్రీస్తు నిజముగా శరీరధారియాయెను అనునదే. అయితే యోహాను యొక్క రచనలను చదివే పాఠకులను ఇబ్బందికి గురిచేయాలని ఉద్దేశం కలిగిన అబద్ధ బోధకులు ఈ వాస్తవాన్ని తిరస్కరించారు (1 యోహాను 2:18–23; 4:1–3). యేసు మానవత్వం యొక్క వాస్తవం గురించి యోహాను స్పష్టం చేయటానికి తను తనతోటి అపొస్తలులతో యేసు మాట్లాడటం చెవులారా విన్నారని, ఆయనను కళ్లారచూచారని ఆయన చేతులను తాకినారని చెప్పాడు. యేసు నిజమైన మానవుడుగా, భౌతిక శరీరాన్ని కల్గి జీవించివున్నాడు కదా!

ఈ యేసు క్రీస్తు ద్వారానే మనం తండ్రితో సహవాసం కల్గివుండవలసి ఉన్నది. ఎందుచేతనంటే, మనం ఆయన ద్వారానే రక్షించబడివున్నాము. "ఆయన ద్వారానే (యేసు ద్వారానే) జీవించునట్లు" దేవుడు తన స్వంత కుమారున్ని ఈలోకానికి పంపించాడు అని యోహాను చెప్తున్నాడు (1 యోహాను 4:9). అందువల్ల ఆయన "మన పాపములకు ప్రాయశ్చిత్తమై యున్నాడు" (1 యోహాను 4:10) మరియు "దేవుడు తన కుమారుని ఈ లోక రక్షకునిగా పంపియున్నాడు" అని యోహాను వ్రాస్తున్నాడు (1 యోహాను 4:14).

దేవుడిచ్చే రక్షణను యేసుక్రీస్తు ద్వారా ఎలా పొందగలం? క్రీస్తునందలి విశ్వాసం ద్వారానే. మనం ఇలా చదువుతున్నాము, "యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవునిమూలముగా పుట్టియున్నాడు. పుట్టించినవానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును" (1 యోహాను 5:1; 3:23 చూడు); "యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవునియందున్నాడు" (1 యోహాను 4:15).

యేసునందలి విశ్వాసంవలన మాత్రమే మనం దేవునితో సహవాసం పొందలేము. గలతీయులకు 3:26 యిలా చెప్తుంది, "యేసుక్రీస్తునందలి విశ్వాసము వలన దేవుని కుమారులని పిలువబడుచున్నాము," మరియు తర్వాత వచనం, "క్రీస్తులోనికి బాప్తిస్మముపొందిన మీరందరు క్రీస్తును ధరించుకొనియున్నారు" (గలతీయులకు 3:27). యేసు క్రీస్తునందు మనం విశ్వాసముంచి, ఒప్పుకొన్న తరువాత మనం క్రీస్తులోనికి బాప్తిస్మము పొందాలి. అలా పొందినప్పుడు దేవునితోను, క్రీస్తుతోను మరియు దేవుని పిల్లలతోను సహవాసం కల్గియుందుము.

### సహవాసము కొనసాగించుట

తండ్రితోను, కుమారునితోను, దేవుని కృపద్వారా పొందినటువంటి సహవాసమును

ఎలా కొనసాగించగలం? ఒక క్రైస్తవుడు ఈ సహవాసాన్ని ఎలా కొనసాగించగలడు? ఇక మిగతా అధ్యాయాలలో ఈ అంశం చర్చించబడింది.

> మేమాయనవలన విని మీకు ప్రకటించు వర్తమానమేమనగా – దేవుడు వెలుగై యున్నాడు; ఆయనయందు చీకటి ఎంతమాత్రమును లేదు. ఆయనతోకూడ సహవాసముగలవారమని చెప్పుకొని చీకటిలో నడిచినయెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారం మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపములేనివారమని చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:5–10).

దేవునితో సహవాసమును కొనసాగించాలంటే, ఒకరి పట్ల ఒకరికి ప్రేమ,[9] దేవునికి విధేయత,[10] మరియు సత్యమందలి నిలిచివుండుటవల్లనే సాధ్యపడుతుంది[11] ఈ వచనాల్లో చూడగలం. 1 యోహాను 1:5–10లో మనం దేవునితో సహవాసంలో నిలిచియుండుటకు షరత్తు ఏమనగా, “ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో” నడుచుటయే (1 యోహాను 1:7). వెలుగులో నడుచుట అనగానేమి? వెలుగులో నడుచుట అనగా నీతి నిజాయితీతో మనం జీవించుట, దేవుని అనుకరించుట, దేవుని చిత్తాన్ని నెరవేర్చుటానికి శ్రమించుట, దేవుని వాక్యానికి విధేయత చూపుట, అనగా “నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునై యున్నది” అన్న రీతిగా నడుచుటయైయుంది (కీర్తనలు 119:105).[12]

కొందరైతే పాపంలోనే జీవిస్తూ (చీకట్లోనే సంచరిస్తూ) కూడ దేవునితో సహవాసం కల్గివుండగలమని నమ్ముతారు (1 యోహాను 1:6). యోహాను అది అసాధ్యమని చెప్తున్నాడు, “ఆయనతో కూడ సహవాసముగలవారమని చెప్పుకొని చీకటిలో నడిచినయెడల మనమబద్ధమాడుచు సత్యమును జరిగింపకుందుము” (1 యోహాను 1:6). ఒకడు మొండిగా పాపములో జీవిస్తూ సమస్త పరిశుద్ధుడైన దేవునితో సహవాసం కల్గి ఆయనతో నడుస్తూ, జీవిస్తూ, అన్యోన్యంగా ఉండగలడా? యోహాను పత్రిక దాన్ని “కాదు అలా కుదరదు!”[13] అని చెప్తుంది.

కొంతమందికి ఈ పాఠం కావలసివున్నది. దేవుని చట్టాల పట్ల వారికి గౌరవం లేదు. సైతాను నడిపింపులో వుంటారు పాపములను, దోషములను చేస్తునే వుంటారు. మరియు ఎప్పుడైతే, సమస్యలలో పడతారో దేవుని సహాయం కోసం మొరపెడుతారు. వెలుగైవున్న దేవుడు వారికి సహాయం చేయాలని కోరుకుంటారు,[14] వారి ప్రార్థనలను ఆలకించాలని కోరుకుంటాడు. వారు చీకట్లోనే జీవించాలని కోరుకుంటు మరోప్రక్క దేవుడు వారికి సహయంచేయాలని ఎందుకు ఎదురుచూస్తారు?

అదే సమయంలో, “వెలుగులో నడుచుట” అనగా ఏమిటో అర్థం చేసుకోవాలి. క్రైస్తవులమైన మనము పాపం చేయకుండ జీవిస్తున్నామని అర్థం కాదు, క్రైస్తవులం కాక మునుపు, క్రైస్తవులమైన తరువాత కూడ మనమందరం పాపం చేశాం. అందుకు యోహాను

ఇలా వ్రాస్తున్నాడు, “మనము పాపములేనివారమని” చెప్పుకొనినయెడల, మనలను మనమే మోసపుచ్చుకొందుము; మరియు “మనలో సత్యముండదు.” “... ఆయనను అబద్ధికునిగా చేయువారమగుదుము; మరియు ఆయన వాక్యము మనలో ఉండదు” (1 యోహాను 1:8, 10బి).[15] ఎప్పుడైతే మనం పాపము చేస్తామో వెంటనే ఆ పాపాన్ని ఒప్పుకొని దేవునితో మన సహవాసాన్ని కొనసాగించుకోవాలి; నమ్మకమైన దేవుడు మన పాపములను క్షమిస్తాడు (1 యోహాను 1:9).[16]

తండ్రితో మన సహవాసాన్ని క్రీస్తునందు విశ్వాసముంచుట ద్వార పొందగలము. మనం వెలుగులో జీవించుట వలన క్రీస్తు సహవాసాన్ని కొనసాగించగలం. దేవుడు మనలను ఆదేశించిన రీతిగా మనం జీవించటానికి ప్రయత్నం చేస్తాము. మనం పాపము చేసినప్పుడు పాపములను ఒప్పుకొంటాము. మన మంచితనంవలన ఈ సహవాసం కొనసాగదు. కాని క్రీస్తురక్తము పాపలన్నిటినుండి మనలను “పవిత్రపరుస్తుంది” కనుక ఆ సహవాసం కొనసాగుతుంది (1 యోహాను 1:7).[17]

## సహవాసంలోని బహుమనాలు

దేవుని సహవాసంలోని బహుమానాలు ఏమిటి? ఆ సహవాసాన్ని మనం కొనసాగిస్తే ఏమి పొందగలము? మనం ఇప్పటికే చదివాము. అదేమనగా, వెలుగులో నడుచుచు ఉన్నప్పుడు దేవునితో సహవాసం కల్గివున్నాము. మన పాపములను పవిత్రపరచుచూ ఉండును. యోహాను ఇలా చెప్తున్నాడు, మన తండ్రితో సహవాసాన్ని కొనసాగించినట్టయితే క్రీస్తు రాకడ పట్ల మనకు ఎంతో నమ్మకంవున్నది (1 యోహాను 2:28). తరువాత ఈ పత్రికలో మనకు మరొక వాగ్దానం ఇవ్వబడింది, “... ఆయన చిత్తానుసారముగా మనమేది అడి గినను ఆయన మన మనవి ఆలకించుననునదియే” (1 యోహాను 5:14). మన ప్రేమగల తండ్రి, దేవుడు తన పిల్లల యొక్క విన్నపాలను తప్పక ఆలకిస్తాడు.

దీనికి తోడుగా, మరొక ఆశీర్వాదాన్ని దేవుని సహవాసంలో పొందగలమని కనుగొనగలం. 7వ వచనం చూడండి: “అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచినయెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును.” మనం వెలుగులో నడచుటవలన దేవునితో సహవాసము, పాప క్షమాపణను పొందుట మాత్రమే కాక “ఒకరితో ఒకరం సహవాసం” కల్గియుందుము. దేవునితో సహవాసం అనుభవిస్తూ, యితర శిష్యులతో కూడ సహవాసమును అనుభవించెదము. ఇక్కడొక సత్యం గురించి తెలుసుకోవలసి వున్నది. మనం దేవునితో సన్నిహిత సహవాసం కల్గివుండుట అనేది ఎవరికి కనపడేది కాదు అని అనుకుంటాము, కాని అది ఎంతో బహిరంగమైన్నది, రహస్యమైనదికాదు.

మనం ఒకరితో సహవాసం కల్గి జీవిస్తున్నామనుకోండి ఆ వ్యక్తితో ఎంతో సన్నిహితంగా ఎంతో మంచి సన్నిహిత సంబంధముతో జీవిస్తున్నామనుకోండి అలాంటపుడు మన మనసులోకి మరోవ్యక్తిని ఆహ్వానించుటను ఎలాగు చిత్రించగలం? మనం ఒక పెద్ద కుటుంబాన్ని గూర్చి ఆలోచిద్దాం! దాట్లో పిల్లలంత ఎంతో సన్నిహితంగా జీవిస్తారు. తల్లిదండ్రులు పిల్లలను పేరు పేరు వరుసన ప్రేమిస్తు వుండటం గమనిస్తువుంటాము. అటువంటి కుటుంబంలో ప్రతి పిల్లవాడు తల్లిదండ్రులచే ఎంతో ప్రేమించబడుతున్నామని భావిస్తారు. ఇటువంటి సన్నిహిత

వ్యక్తిగత సహవాసం తండ్రితో మరియు పిల్లలతో వున్నపుడు దాన్ని తుడిచి వేయలేరు. అదేవిధంగా, ఈ సహవాసం సహోదరుల మధ్యను, కొనసాగుతూ అంచెల అంచెలుగా అభివృద్ధి పొందుతుందని భావించాలి.

అదే ఈ రోజున సంఘం దేవుని కుటుంబముగా విలసిల్లుతుంది. కుటుంబంలోని ప్రతి వ్యక్తి ఎంతో సన్నిహిత సంబంధం కల్గివున్నాడు. అదే సమయంలో ప్రతి సహోదరునితోను సహోదరితోను సన్నిహిత సంబంధం కల్గివుండడం మనం చూడగలం. ఈ కుటుంబములో అసూయలకు తావు, లేవు, చింతకు తావులేదు. ఒకని మన్ననలను పొందటానికి ఆతురత పొందవలసిన అవసరం కూడ లేదు. పిల్లలందర్ని కూడ దేవుడు ప్రేమిస్తాడు కాబట్టి ఆయన సహవాసంలో వారు జీవిస్తున్నారు కాబట్టి ఒకరినొకరు ప్రేమిస్తూ ఇతర సభ్యులతో కూడ కలిసి సన్నిహితులైయున్నారు. ఇటువంటి ఆత్మీయ పరిశుద్ధ సహవాసం మన సంఘాలలో వున్నది గనుక అది తండ్రితో సహవాసం కల్గివుండుట వారి బహుమానాలకు కారణమని గ్రహించవచ్చు.

## ముగింపు

తండ్రితో సహవాసం కల్గి జీవించుట వలన బహుమానాలు ఉన్నాయా? అవును ఉన్నవి, అసలైన బహుమానం ఏమిటంటే, ఈ గొప్ప సహవాసం అనేది క్రైస్తవులుగా, మన నిరీక్షణ మరియు మహిమ, ఇప్పటికి ఎల్లప్పటికి నిరంతరం ఎంతో సన్నిహితముగా తండ్రితో సహవాసమును కొనసాగించుట. మనమందరం అనుదినం ఆయనతో జీవిస్తూ ఆయనతో నడచుచూ ఉందుము గాక.

---

సూచనలు

[1]“సహవాసము” అన్న పదము గ్రీకు మూల భాషనుండి వచ్చింది *koinonia* అంటే, “అందరూ కలిసిపంచుకునేది” అని అర్థం వస్తుంది. (W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* [Nashville: Thomas Nelson Publishers, 1985], 233.) [2]Lowell Mason, “Nearer, My God, to Thee,” *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1996). Other hymns with similar ideas include “Nearer, Still Nearer,” “Be with Me, Lord,” “Thou, My Everlasting Portion” (“Close to Thee”), and “My God and I.” [3]1 యోహానులోని యితర వాక్య భాగాల్లో కూడ క్రైస్తవులు దేవుని తెలుసుకొనుటను గురించి చెబుతున్నాయి: 2:13, 14; 4:7, 8; 5:20 చూడు. [4]“దేవునియందు నిలిచియుండుట ఆయన మనయందు నిలిచియుండుట అనేది 1 యోహాను 2:6, 27, 28; 3:6, 24; 4:12, 13, 15 16. మనం దేవునిలో నిలిచియుండుట ఆయన మనలో నిలిచియుండుట అని చెప్పడంతోపాటు “క్రైస్తవుడు వెలుగులో నిలిచియుంటాడు” అనే విషయం యోహాను ప్రత్యక్షంగా తెలుపుచున్నాడు (2:10) మరియు “అతనిలో ఆ బీజమున్నది” (3:9) అంటున్నాడు. ఇంకో విధంగా చెప్పాలంటే, ఒక క్రైస్తవుడు గనుక తన సహోదరుని ప్రేమించనట్టయితే అతడు మరణంలో నిలిచియుంటాడు (3:14) అంటున్నాడు. అతడు గనుక తన సహోదరుని ద్వేషించినట్ట యితే అతనిలో నిత్య జీవము నిలిచియుండదు (3:15); అతడు తన సహోదరునికి సహాయము చేయ తృణీకరిస్తే, దేవుని ప్రేమ అతనిలో నిలిచియుండదు (3:17). [5]ఈ వచనాలు 1 యోహానుకు “ప్రారంభ వాక్యాలుగా” నిలిచినాయి, 1 యోహాను 1:1–14తో సమాతరంగావుంటాయి. [6]Stephen S. Smalley, *1, 2, 3 John,* Word Biblical Commentary (Waco, Tex.: Word Books, 1984), 6; F. F. Bruce, *The Epistles of John: Introduction, Exposition and Notes* (N.p.: Pickering & Inglis, 1970; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 35. [7]Guy N. Woods, *A Commentary on the New Testament Epistles of Peter, John, and Jude* (Nashville: Gospel Advocate Co., 1983), 210. [8]Thomas F. Johnson, *1, 2, and 3 John,* New In-

ternational Biblical Commentary (Peabody, Mass.: Hendrickson Publishers, 1993), 25. (Emphasis removed.) [9]1 యోహాను 3:14, 15, 17; 4:8, 12, 13 కూడ చూడు. [10]1 యోహాను 3:24ఎ మరియు 2:17బి.

[11]1 యోహాను 2:24 చూడు. [12]వెలుగులో నడుచుట అనేది మనం క్రీస్తులో ఉన్న మన సహోదరులను, సహోదరీలను ప్రేమించుట అనేదానికి సమానమైనది (1 యోహాను 2:9–11). [13]1 యోహాను 1:5–7 పత్రికలోని మరో ప్రాముఖ్యమైన అంశాన్ని మనకు పరిచయం చేయుచున్నది: దేవుని బిడ్డ పాపంచేయకుండ నీతి నియమాలతో జీవించవలసిన అవశ్యకత ఎంతోవున్నదని. ఉదాహరణకు, 1 యోహాను 2:1, 29; 3:6, 10 చూడు. [14]“దేవుడు ప్రేమయైయున్నాడని” అని 7వ వచనం చెబుతున్నది. 4:8, 16లో “దేవుడు వెలుగైయున్నాడు” అని మనం చదువుతాం. “దేవుడు వెలుగైయున్నాడు” గనుక ఆయన పరిశుద్ధునిగా నీతిమంతునిగాయున్నాడనునదియే. ఆయనలో ఏ పాపము లేదు. “దేవుడు ప్రేమయైయున్నాడు” గనుక ఆయన ప్రేమించువాడని, దయగలవాడని, కనికరం, విశాల హృదయం గలవాడుగా ఉన్నాడు. [15]ఈ అబద్ధ బోధకుల విషయం, యోహాను మూడు రకాలైన వ్యతిరేఖత కనబరుస్తున్నాడని వ్యాఖ్యాన కర్తలు అంటున్నారు (1) దేవుని సహవాసంలో ఉంటూ కూడ పాపం చేయడానికి సామర్థ్యం కలిగియున్నామని చెప్పుకుంటున్నారని (6 వచనం), (2) పాపం అనే సూత్రాన్ని వ్యతిరేకిస్తున్నారని (8 వచనం), మరియు (3) తాము పాపము చేశాము అని ఒప్పుకోవడం లేదు (10 వచనం). యోహాను ఈ మూడింటిని ఖండించాడు. (John R. W. Stott, *The Epistles of John,* The Tyndale New Testament Commentaries [Grand Rapids, Mich.: Wm. B. Erdmans Publishing Co., 1960]. 72-79.) [16]క్రైస్తవులు సైతం తమ పాపముల విషయం మారుమనస్సు పొందవలసి ఉన్నది (అపొస్తలుల కార్యములు 8:22). [17]1:7 వచనంలో, “నడచుట,” “కలిగియుండుట,” “శుద్ధిచేయబడుట” అనే పదాలన్ని కూడ “వర్తమాన కాలంలో ఉన్నాయి కాబట్టి క్రియ జరుగుచునే ఉన్నదన్న నిదర్శనం మనకు కలుగుతుంది: “మనం గనుక వెలుగులో నడచిన ప్రకారం … మనం ఒకరితోనొకరం సహవాసం కలిగియుంటాము … అప్పుడు ప్రభువైన యేసు రక్తము మనలను పరిశుద్ధంగా చేయును.”